తెలంగాణ
TELTEL/2023/88710
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శనివారం - 11- జూలై 2026 | సంపుటి : 4 | సంచిక : 37 | పేజీలు - 8 | వెల : రూ 7 | www.telanganamuchatlu.in




# ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని మొలకెత్తనివ్వం

## సీఎం రేవంత్ రెడ్డి



**ఖమ్మం బ్యూరో, జులై 10(తెలంగాణ ముచ్చట్లు )**

తెలంగాణలో రాష్ట్రం లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 182 అసెంబ్లీ స్థానాలకు 117 సీట్లు గెలిచి రెండవసారి కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాథపురం లో రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా తుది విడత నిధులను బటన్ నొక్కి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పదేళ్ల పాటు బీఆర్ ఎస్ రాక్షస పాలన సాగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వారి పాలనలో రైతుల కు బేడీలు వేశారని మండిపడ్డారు.దీంతో ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అనేది లేకుండా ప్రజలు చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో 2023 లో ఓ అద్భుతం జరిగింది. కాంగ్రెస్ పార్టీ లోకి అ డు గు పె ట్టి న పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెంట ఆనాడు కాంగ్రెస్‌లోకి ఉప్పెన లా జనం వచ్చారు. కారు పార్టీని ప్రజలు ఇక్కడ మళ్ళీ మొలకెత్తనివ్వరు.

2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ డబ్బు మూటలను కాంగ్రెస్ తట్టుకోలేదని కొందరు అన్నారు. అయితే 65 సీట్లలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని చెప్పి మరీ గెలిచి చూపించాం. పార్లమెంట్ ఎన్నికల్లో నూ ఆ పార్టీకి గుండు సున్నా వచ్చేలా చేశామన్నారు.

2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగవు. తెలంగాణలో 2029 జూన్‌లోనే అసెంబ్లీ ఎన్నికలు వస్తాయి. 2029లో జరిగే కురుక్షేత్రంలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సే.

మిగతా 2లో

# ఖమ్మం గడ్డపై 'సంక్షేమ' జైత్రయాత్ర..
# రైతు ఆశీర్వాద సభతో అఖండ విజయం!

- భ(గ)ట్టి విక్రమార్క' గా రుజువు.. సక్సెస్ ఫుల్ గా ముగిసిన రైతు ఆశీర్వాద సభ!
- మధిర గడ్డపై సీఎం రేవంత్ తొలి అడుగు.. జిల్లాలో పదికి పది సీట్లు లక్ష్యంగా కాంగ్రెస్ దూకుడు!
- అవినీతి రక్కసిపై కాంగ్రెస్ సమరశంఖం....బీఆర్ఎస్ పాలనపై జగన్నాథపురం వేదికగా నిప్పులు చెరిగిన సీఎం, డిప్యూటీ సీఎం !
- జగన్నాథపురంలో 'రైతు ఆశీర్వాద సభ'కు పోటెత్తిన జననీరాజనం

5లో



# జర్మనీ పెట్టుబడులకు ఆహ్వానం

- జర్మన్ ప్రతినిధులతో భేటీ
- తయారీ రంగానికి ప్రోత్సాహం
- తెలంగాణలో విస్తృత అవకాశాలు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**హైదరాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):**

దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తయారీ రంగ పరిశ్రమల స్థాపనకు తెలంగాణ అత్యంత అనుకూల రాష్ట్రంగా నిలిచిందని రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు జర్మనీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జర్మనీ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని కోరారు. బవేరియా ఆర్థిక వ్యవహారాలు, ప్రాంతీయ అభివృద్ధి, ఇంధన శాఖ ఉపమంత్రి టోబియాస్ గోట్‌హార్ట్ నేతృత్వంలోని జర్మనీ ప్రతినిధి బృందం శుక్రవారం డాక్టర్ బి.ఆర్. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది.

మిగతా 2లో

# తోటపల్లిలో సాంకేతిక కేంద్రం

- రూ.45 కోట్లతో నిర్మాణం
- మంత్రుల చేతుల మీదుగా భూమిపూజ
- ఉపాధికి కొత్త అవకాశాలు



**సిద్దిపేట, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో రూ.45.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అధునాతన సాంకేతిక కేంద్రం నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆధునిక సాంకేతిక రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువతకు మెరుగైన నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ అత్యాధునిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.

రూ.45.15 కోట్లతో నిర్మించనున్న ఈ కేంద్రంలో ఆధునిక సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

మిగతా 2లో



# హైదరాబాద్‌లో కండౌ కేంద్రం

- కృత్రిమ మేధకు ఊతం
- చిప్ రూపకల్పన కేంద్రం
- కేటీఆర్ ప్రారంభోత్సవం

**హైదరాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):**

స్విట్జర్లాండ్‌కు చెందిన కండౌ ఏఐ సంస్థ భారత కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రారంభించారు. ప్రపంచ మార్కెట్ కోసం తదుపరి తరం కృత్రిమ మేధ, అర్థవాహక సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుంది. తెలంగాణకు చెందిన సృజన్ లింగా సహ వ్యవస్థాపకుడిగా ఉన్న కండౌ ఏఐ, ప్రపంచ ప్రఖ్యాత పెట్టుబడిదారుల నుంచి 225 మిలియన్ డాలర్ల నిధులు సమీకరించింది. భారతదేశంలో తన చిప్ రూపకల్పన ప్రధాన కేంద్రంగా హైదరాబాద్‌ను ఎంపిక చేసుకోవడం రాష్ట్ర సాంకేతిక రంగానికి మరో కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ప్రస్తుతం 150 మందికి పైగా ఇంజినీర్లు అత్యాధునిక చిప్ రూపకల్పనలో పనిచేస్తున్నారని సంస్థ వెల్లడించింది. కృత్రిమ మేధ, అర్థవాహక రంగాల్లో ప్రపంచ స్థాయి పరిష్కారాల అభివృద్ధిపై ఈ బృందం దృష్టి సారించనుంది.

హైదరాబాద్‌లోని నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, సాంకేతిక రంగంలో రాష్ట్రం సాధించిన పురోగతిపై ప్రపంచ సంస్థలకు ఉన్న విశ్వాసానికి ఇది మరో నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. కండౌ ఏఐ వంటి సంస్థలు రాష్ట్రానికి రావడం వల్ల

మిగతా 2లో

# బోనాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- శాఖల సమన్వయానికి ఆదేశాలు
- భక్తులకు అన్ని సౌకర్యాలు
- గంగా జమున సంస్కృతికి ప్రతీక
- మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):**

హైదరాబాద్‌లో నిర్వహించే ఆషాఢ బోనాల ఉత్సవాలు తెలంగాణ గంగా-జమున సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గోల్కొండ కోటలోని జగదాంబిక మహంకాళి ఆలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొన్న ఆమె, ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2లో

# సింగరేణి కార్మికుల కోసం పోరాటం ఆగదు: కవిత

- ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి
- కార్మికుల హక్కులు, భద్రతపై కవిత డిమాండ్



**మణుగూరు, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):**

సింగరేణి రెండో విడత బాయిబాట కార్యక్రమంలో భాగంగా భారత రాష్ట్ర సమితి నాయకురాలు కల్వకుంట్ల కవిత మణుగూరులోని పీకే ఓపెన్‌కాస్ట్–2 గనిని సందర్శించి కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని మొలకెత్తనివ్వం

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ సీట్లు 26, అసెంబ్లీవి 182కి పెరుగుతాయి. 182లో 117 సీట్లు గెలిచి రెండోసారి ప్రజాపాలన వస్తుంది. భద్రాచల రాముడిపై ఆన ఇది కాంగ్రెస్ కార్యకర్తల ప్రతిజ్ఞ అన్నారు .

కల్వకుంట్ల కౌరవ కుటుంబాన్ని పాతాళానికి తొక్కుతాం. పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌లో బంధించాం. ఆ పాపాల భైరవుడికి ఇకపై విముక్తి లేదు. ఆనాడు వరి వేస్తే ఉరి వేసినట్లే అని కేసీఆర్ అన్నారు. కానీ మేం వ్యవసాయం దండగ కాదు పండుగ అన్నాం. పేదలకు సన్నబియ్యం వడ్లకు బోనస్ అందిస్తున్నాం.



అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశాం. ప్రతి సందర్భంలోనూ వారిని ఆదుకుంటూ వస్తున్నాం. రైతు కళ్ల ల్లో ఆనందమే మాకు ఆశీర్వాదం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే ప్రభు త్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. బావా బామ్మర్దులిద్దరూ ఊళ్ల పై పడి తెగ తిరుగుతున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని విష ప్రచారం చేశారు.

ఇప్పుడు కరెంట్ తీగలు పట్టుకోండి.సలసల మాడి పోతారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్. ఆనాడు డబుల్ బెడ్ రూమ్‌ల పేరుతో సినిమా కథలు చెప్పారు. ఇప్పుడు పొంగులేటి 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నారని అన్నారు.

కన్నెపల్లి పంప్‌హౌస్ లు ఓపెన్ చేయాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. కన్నెపల్లి పంప్‌లు ఆన్ చేస్తే భద్రాచల రాముడి ఆలయం సహా 44 గ్రామాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని సీఎం రేవంత్ రెడ్డి వాఖ్యానించారు.బీజేపీ లో చేరేందుకు హరీశ్ రావు, మంతనాలు జరుపుతున్నారో లేదో భద్రాచల రాముడిపై ఒట్టేసి చెప్పాలన్నారు.



# జర్మనీ పెట్టుబడులకు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణ-జర్మనీ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ఉన్న అవకాశాలపై ఇరు పక్షాలు చర్చించాయి.

పెట్టుబడిదారులకు అనుకూల పారిశ్రామిక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులతో తెలంగాణను ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని మంత్రి వివరించారు. పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలను ప్రతినిధి బృందానికి వివరించారు. జీవశాస్త్రాలు, జీవసాంకేతికం, అంతరిక్ష, రక్షణ రంగాలు, ఆధునిక తయారీ, సూక్ష్మ ఇంజినీరింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, అర్ధవాహకాలు, వాహన తయారీ, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఆరోగ్యం, పరిశోధన, ఆవిష్కరణలు, స్వచ్ఛ ఇంధనం, ప్రపంచ సామర్థ్య కేంద్రాలు, పరిశ్రమల ఆధునికీకరణ వంటి రంగాల్లో తెలంగాణలో విస్తృత పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు.

ఈ రంగాల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆధునిక సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర వ్యవస్థను ప్రభుత్వం రూపొందిస్తోందన్నారు. పెట్టుబడులతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లోనూ తెలంగాణ-జర్మనీ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్, హైదరాబాద్‌లోని జర్మనీ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్, బవేరియా ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యనిర్వాహక సంచాలకురాలు ఉల్రికె హాఫ్‌మన్, బవేరియా-భారత్ కార్యాలయ కార్యనిర్వాహక సంచాలకుడు జాన్ కొట్టాయిల్ తదితరులు పాల్గొన్నారు.




# తోటపల్లిలో సాంకేతిక కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, సాంకేతిక సేవలు ఒకే చోట లభించేలా ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక యువతకు నాణ్యమైన శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే అవకాశముందని వివరించారు.

ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తోందని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి ప్రాజెక్టులను వేగంగా అమలు చేస్తోందని మంత్రులు పేర్కొన్నారు.

ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి ఈ కేంద్రం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు తదితరులు పాల్గొన్నారు.



# బోనాలకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా బోనాల జాతర పోస్టర్, బ్రోచర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరిగే గోల్కొండ బోనాల ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సంపూర్ణ సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, అగ్నిమాపక సదుపాయాలు, ప్రత్యేక బస్సులు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.



జూలై 16న లంగర్‌హౌస్ కూడలి నుంచి ప్రారంభమయ్యే తొలి బోనం, తొట్టెల ఊరేగింపు, రథోత్సవం, మెట్ల పూజకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి నిర్ణీత తేదీల్లో జరిగే అన్ని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేవాలయ పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, మొబైల్ మరుగుదొడ్లు, తాగునీటి కేంద్రాలు, వైద్య శిబిరాలు, అత్యవసర అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. గోల్కొండ కోట పరిధిలోని రహదారులు, మెట్లు, విద్యుత్ దీపాలు, ఎత్తైన దీప స్తంభాలు, సూచిక బోర్డులు, విశ్రాంతి షెడ్లు తదితర సౌకర్యాలు ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు.

బోనాల ఉత్సవాల సమయంలో దైవ సేవకు అంకితమైన శివసత్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేకంగా సహకరించాలని మంత్రి సూచించారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, బాలింతల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, భక్తుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. అవసరమైతే పోలీసు నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గోల్కొండ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోత్సవమని మంత్రి పేర్కొన్నారు. భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని సంతృప్తిగా ఇళ్లకు చేరేలా ప్రభుత్వం అన్ని విధాలా ఏర్పాట్లు చేస్తోందన్నారు. సమావేశం అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని జగదాంబిక మహంకాళి అమ్మవారిని ప్రార్థించారు.

# సింగరేణి కార్మికుల కోసం పోరాటం ఆగదు: కవిత

(మొదటి పేజీ తరువాయి)

అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తమ పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన ఫ్లెక్సీలను కూడా పోలీసులు తొలగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు చేసినప్పటికీ కార్మికుల హక్కుల కోసం చాలామంది మాట్లాడటం లేదని, అయితే కార్మికుల కోసం కొందరు యూనియన్ నాయకులు మాత్రమే పోరాడుతున్నారని అన్నారు.



ఎన్ మైనస్, ప్రభుత్వ సెలవుల విషయంలో గతంలో తీసుకున్న నిర్ణయాల వల్ల కార్మికులకు నష్టం జరిగిందని తెలిసిందని, ఆ విషయంలో కార్మికులకు క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఉన్న విధంగానే ఆ సౌకర్యాలు కొనసాగించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న సుమారు మూడు వేల ఉద్యోగాలను ఆధారిత నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య బోర్డు సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి పెండింగ్‌లో ఉన్న ఆధారిత నియామకాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. అలియాస్ పేర్ల సమస్యతో వేలాది మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే పరిష్కారం చూపాలని అన్నారు. విజిలెన్స్ కేసులతో కార్మికులను వేధించడం సరికాదని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణికి కేంద్ర ప్రభుత్వం మరిన్ని బొగ్గు గనులను కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కవిత కోరారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వారి హక్కులు, సంక్షేమం కోసం అవసరమైతే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.



# హైదరాబాద్‌లో కండౌ కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

యువ ఇంజినీర్లకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నుంచే ప్రపంచ భవిష్యత్ కృత్రిమ మేధ సాంకేతికతను నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న కండౌ ఏఐ బృందానికి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంస్థ ప్రపంచ సాంకేతిక రంగంలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బండి భగీరథ్‌కు బెయిల్

- **చర్లపల్లి జైలు నుంచి విడుదల**
- **హైకోర్టు షరతులతో అనుమతి**

**హైదరాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):**



పోక్సో చట్టం కింద నమోదైన కేసులో తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడంతో బండి భగీరథ్ శుక్రవారం చర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి విడుదలయ్యారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రతులు జైలు అధికారులకు అందిన అనంతరం అవసరమైన న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేసి ఆయనను విడుదల చేశారు. భగీరథ్ విడుదల సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు, సన్నిహితులు చర్లపల్లి జైలు వద్దకు చేరుకుని ఆయనకు స్వాగతం పలికారు. విడుదల అనంతరం వారు కొద్దిసేపు ఆయనతో మాట్లాడారు. బెయిల్ మంజూరు చేస్తూ తెలంగాణ హైకోర్టు పలు కీలక షరతులు విధించింది. కేసు దర్యాప్తులో సంబంధిత అధికారులకు పూర్తిగా సహకరించాలని, విచారణకు అవసరమైనప్పుడు వారి ఎదుట తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించింది. అదేవిధంగా కేసులోని సాక్షులు లేదా ఫిర్యాదుదారులను ఎలాంటి ప్రభావానికి గురిచేయరాదని హైకోర్టు స్పష్టం చేసింది. బెయిల్ షరతులను తప్పనిసరిగా పాటించాలని కూడా పేర్కొంది. కేసు విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో హైకోర్టు విధించిన నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని న్యాయస్థానం ఆదేశించింది. షరతుల ఉల్లంఘన జరిగితే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి కేంద్ర కారాగార అధికారులు విడుదల ప్రక్రియను పూర్తి చేశారు. కేసు తదుపరి విచారణ సంబంధిత న్యాయస్థానంలో కొనసాగనుంది.

# జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి



- టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సొడమల్ల యోహాన్, ఏ బూ సి సంపత్.

**జమ్మికుంట టౌన్ జులై 10 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతూ హుజురాబాద్ డిపో మేనేజర్ కు టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సొడమల్ల యోహాన్, ఏ బూసి సంపత్ లు మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలు ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ప్రజల కోసం తీసుకొస్తున్న సౌకర్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడంలో జర్నలిస్టుల ప్రాత్ర కీలకమని అన్నారు. మా యొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్లుగా ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సదుపాయం అమలు చేస్తున్నందుకు ఆర్టీసీ సంస్థకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారు. దీనివల్ల జర్నలిస్టులకు అధిక భారం అవుతుందని ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి జర్నలిస్టులు వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరించడం వలన చార్జీల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ మా జర్నలిస్టులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు. భూపతి సంతోష్, జిల్లా కమిటీ నాయకులు దొడ్డే రాజేంద్రప్రసాద్, ఎండి కాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ట్రాక్టర్ వినియోగంపై ఆరోపణలు.. నిజానిజాలు తేల్చాలని గ్రామస్థుల విజ్ఞప్తి



**పెద్దమందడి, జూలై 10(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి జిల్లా పెద్దమందడి గ్రామంలో గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్, వాటర్ ట్యాంక్, అలాగే సిబ్బందిని వ్యక్తిగత నిర్మాణ పనులకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. స్థానికుల కథనం ప్రకారం, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ)లో చేపడుతున్న నిర్మాణ పనుల కోసం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా సిమెంట్ రవాణా చేయడంతో పాటు, గ్రామ వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, పంచాయతీ సిబ్బందిని కూడా ఆయా పనులకు వినియోగిస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వార్డ్ సభ్యుడు బ్రహ్మయ్య తెలిపారు. ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన గ్రామపంచాయతీ వనరులను వ్యక్తిగత పనులకు ఉపయోగించినట్లయితే సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ అంశంపై గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా తాను ప్రస్తుతం జిల్లా కేంద్రంలో శిక్షణ (ట్రైనింగ్)లో ఉన్నందున అందుబాటులో లేనని, ఈ వ్యవహారంపై తనకు పూర్తి సమాచారం లేదని తెలిపారు. పూర్తి వివరాలు తెలుసుకున్న అనంతరం స్పందిస్తానని పేర్కొన్నారు.

# 16వ వార్డ్ లో డాక్టర్ వంశీ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



- ప్రారంభించిన చైర్‌పర్సన్ సుహాసిని మనోజ్ రావు

**హుజురాబాద్, జూలై 10(తెలంగాణ ముచ్చట్లు ):** హుజురాబాద్ పట్టణంలోని 16వ వార్డులో డాక్టర్ వంశీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మనోజ్ రావు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా కంటి సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె అన్నారు.
శిబిరంలో పాల్గొన్న వారికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడంలో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బండ వెన్నెల నవీన్, సొల్లు సునీత బాబు, సందమల్ల పుణ్యబాబు, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.
అవసరమైతే దీనిని మరింత పత్రికా శైలిలో లేదా పెద్ద వార్తగా కూడా మార్చి ఇవ్వగలను.

# జమ్మికుంటలో బీజేపీకి భారీ షాక్.. బీఆర్ఎస్‌లో చేరిన కీలక నాయకులు





- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బీజేపీ నాయకుల చేరిక.. కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు

**జమ్మికుంట టౌన్ జులై 10 (తెలంగాణ ముచ్చట్లు):** హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో బీజేపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. జమ్మికుంట మండల బీజేపీ అధికార ప్రతినిధి రుద్రవేనా రమేష్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు చిన్న కొమురయ్య, భిక్షపతి, వెంకట నారాయణ, సురేష్ కూడా బీఆర్ఎస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీసిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన బీజేపీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడంలో విఫలమైందని ఆరోపించారు.
ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడిన పార్టీగా బీఆర్ఎస్‌పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసించి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జమ్మికుంటతో పాటు హుజురాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా మరిన్ని చేరికలు ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో గంద్రపల్లి సర్పంచ్ లక్ష్మణ్ రావు, శంభునిపల్లి సర్పంచ్ సదానందం, మాజీ సర్పంచుల ఫోరం నాయకుడు వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి నవధాన్యాలే బలమైన పునాది



**జమ్మికుంట టౌన్ జులై 10 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా రైతుల్లో ప్రోత్సహించే లక్ష్యంతో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట ఆధ్వర్యంలో శుక్రవారం సైదాబాద్ గ్రామంలో నవధాన్యాల ఫీల్డ్ వద్ద క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ నాయకత్వం వహించగా, రైతు ప్రతాప్ స్వరూప్ పొలంలో ప్రదర్శన చేపట్టారు.
ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ, పొలాల్లో నవధాన్యాలు చల్లడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు భూసారం పెరుగుతుందని తెలిపారు. 9 నుంచి 30 రకాల నవధాన్యాలను సాగు చేస్తే వాటి వేర్ల వద్ద ఏర్పడే ప్రయోజనకర సూక్ష్మ జీవులు, ముఖ్యంగా నత్రజనిని స్థిరీకరించే రైజోబియం వంటి బ్యాక్టీరియాకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. దీంతో నేల సేంద్రియ శక్తి పెరిగి పంటలకు అవసరమైన పోషకాలు సహజసిద్ధంగా అందుతాయని చెప్పారు. అలాగే చల్లిన నవధాన్యాలను 35 నుంచి 40 రోజుల వ్యవధిలో పొలంలో కలియదున్నడం ద్వారా నేలలో సేంద్రియ పదార్థం పెరిగి, తదుపరి పంటలకు అధిక దిగుబడులు సాధించేందుకు దోహదపడుతుందని రైతులకు సూచించారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో గ్రామ రైతులు, ఫీల్డ్ కోఆర్డినేటర్లు దాట్ల రమాదేవి, రాము, రమేష్ తదితరులు పాల్గొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పొందారు. కార్యక్రమం రైతుల్లో విశేష ఆసక్తిని రేకెత్తించింది.

# ఇందిరమ్మ ఇళ్లతో కొత్త జీవితానికి శ్రీకారం



**ఎల్కతుర్తి జులై, 10(తెలంగాణ ముచ్చట్లు):** ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎర్రోళ్ల హైమావతి-చిరంజీవి దంపతుల నూతన గృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు సొంత ఇంటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, పేదల జీవితాల్లో వెలుగులు నింపి ప్రతి అర్హ కుటుంబానికి సొంతింటిని అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నాయని తెలిపారు.
అనంతరం ఎర్రోళ్ల హైమావతి-చిరంజీవి దంపతులను శాలువాతో సన్మానించి అభినందించారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల చైతన్య కుమార్, పల్లె రాకేష్ గౌడ్, తడుగుల రాజ్ కుమార్, సరితతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో ఉత్తమ సేవలకు ఘన సత్కారం



**వనపర్, జూలై10(తెలంగాణ ముచ్చట్లు):** జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో దాదాపు మూడు సంవత్సరాల పాటు అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ విశేష సేవలందించిన ఉపాధ్యాయులను సాహితీ కళా వేదిక ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్య బోధనతో పాటు జిల్లా విద్యాశాఖ పరిపాలనకు సంబంధించిన బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తమ సేవా కాలంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి అందరి ప్రశంసలు అందుకున్న ఉపాధ్యాయులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా విద్యాశాఖలో జీసీడీఓ విధులు నిర్వహించిన శుభలక్ష్మిని, కోఆర్డినేటర్‌గా సేవలందించిన యుగంధర్‌ను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మెలుగుతూ, సమర్థవంతమైన సేవలు అందించిన వారి సేవలను శంకర్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు కందూరు నారాయణరెడ్డి, బైరోజు చంద్రశేఖర్, ఎం.ఎ. సత్తార్, దేశి రాములు యాదవ్, ఆర్‌డీఎస్ సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్, బండారు శ్రీనివాస్, గంధం నాగరాజు, డా. కంటే నిరంజనయ్య, జితేందర్, భాస్కర్, రామ్‌రెడ్డి, శ్రీలక్ష్మి, మద్దిలేటి, కృష్ణవేణి, శోభ, నుస్రత్, తబస్సుం, శైలజ, పుష్పలత, హేమలత పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## విజయవంతమైన వామపక్ష విద్యార్థి సంఘాల బంద్



### ప్రభుత్వానికి విద్యార్థి సంఘాల వినతి

**హుజురాబాద్, జూలై 10(తెలంగాణ ముచ్చట్లు ):** విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమం విజయవంతమైందని విద్యార్థి సంఘ నాయకులు కొలుగూరి సూర్యకిరణ్, రామారపు వెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంపై ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాక రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
ప్రభుత్వ పాఠశాలలను క్లస్టర్ స్కూల్స్‌గా విలీనం చేసే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, ప్రతి జిల్లాకు పూర్తిస్థాయి జిల్లా విద్యాధికారులను నియమించాలని కోరారు.
ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు రాంపల్లి రోహిత్, రాహుల్, సాయి తేజ, సందీప్, నవీన్, బన్నీ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## వనపర్తి అభివృద్ధికి రూ.2,147 కోట్ల ముద్ర.. పేదలకు రూ.79.89 కోట్ల చేయూత



- వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి

**వనపర్తి,జూలై11(తెలంగాణ ముచ్చట్లు):** గత 30 నెలల కాలంలో వనపర్తి నియోజకవర్గంలో రూ.2,147 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా 13,167 మంది లబ్ధిదారులకు రూ.79.89 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 17వ విడత ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్), కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తోందన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 7,371 మందికి రూ.18.05 కోట్లు, కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పథకం కింద 5,385 మందికి రూ.53.91 కోట్లు, ఎల్ఓసీ పథకం ద్వారా 411 మందికి రూ.7.92 కోట్ల వైద్య సహాయం అందించినట్లు వివరించారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే విమర్శలు చేస్తూ, గత ప్రభుత్వ హయాంలో అవినీతి, అధికార దుర్వినియోగం పెరిగాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 16వ వార్డ్ లో డాక్టర్ వంశీ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు





- ప్రారంభించిన చైర్‌పర్సన్ సుహాసిని మనోజ్ రావు

**హుజురాబాద్, జూలై 10(తెలంగాణ ముచ్చట్లు ):** హుజురాబాద్ పట్టణంలోని 16వ వార్డులో డాక్టర్ వంశీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మనోజ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా కంటి సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె అన్నారు. శిబిరంలో పాల్గొన్న వారికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడంలో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బండ వెన్నెల నవీన్, సొల్లు సునీత బాబు, సందమల్ల పుణ్యబాబు, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. అవసరమైతే దీనిని మరింత పత్రికా శైలిలో లేదా పెద్ద వార్తగా కూడా మార్చి ఇవ్వగలను.

# బండి సంజయ్ జన్మదిన వేడుకలకు శ్రీకారం.. విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ





- ఇల్లందకుంటలో సేవా కార్యక్రమం.. మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ

**హుజురాబాద్, జూలై 10(తెలంగాణ ముచ్చట్లు ):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇల్లందకుంట మండలంలోని కనగర్తి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు, బండి సంజయ్ వీరాభిమాని మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యే సమాజ అభివృద్ధికి పునాది" అనే లక్ష్యంతో విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ, ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనకు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఉప్పుల శ్రీనివాసరెడ్డి, బచ్చల భానుచందర్, అరవింద్ రెడ్డి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా బండి సంజయ్ జన్మదిన వేడుకలకు ప్రత్యేకత చేకూరిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో 4 కిలోల కణితి విజయవంతంగా తొలగింపు

- ఆర్ఎంఓ డా. శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం అరుదైన శస్త్రచికిత్స



**హుజురాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):** హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరో అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణుగుంట్ల కొమురమ్మ తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యులు రోగికి పలు వైద్య పరీక్షలు నిర్వహించగా కడుపులో భారీ కణితి ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితిని పరిశీలించిన అనంతరం ఆర్ఎంఓ డా. శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలోని వైద్య బృందం అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్స చేపట్టి సుమారు నాలుగు కిలోల బరువున్న కణితిని విజయవంతంగా తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడం పట్ల రోగి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సతో ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయనే విషయాన్ని వైద్యులు పేర్కొన్నారు.


# నీటి సంరక్షణే లక్ష్యం.. హుజురాబాద్‌లో 'నీటి ప్రతిజ్ఞ'

**హుజురాబాద్, జూలై 10(తెలంగాణ ముచ్చట్లు ):** తెలంగాణ రాష్ట్ర సీడీఎంపీ (సి డి ఎం పీ ) ఆధ్వర్యంలో, స్థానిక మున్సిపల్ పాలకవర్గం ఆదేశాల మేరకు హుజురాబాద్ మున్సిపాలిటీలో శుక్రవారం 'నీటి ప్రతిజ్ఞ' కార్యక్రమాన్ని నిర్వహించారు.
మున్సిపల్ కమిషనర్ బి. కేశన్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది నీటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి నీటి బొట్టు విలువైనదని, ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఇళ్లలో, కార్యాలయాల్లో నీటి లీకేజీలను వెంటనే నివారించడంతో పాటు వర్షపు నీటి సంరక్షణ చర్యలను చేపట్టాలని కోరారు. భావి తరాలకు తాగునీటి కొరత రాకుండా ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను సామాజిక బాధ్యతగా భావించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## దిండు రవీందర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి

**• స్నేహితులు బండి ప్రవీణ్, తిరుపతి రెడ్డి**

**పెద్దమందడి,జూలై10(తెలంగాణ ముచ్చట్లు):** ఖిల్లాఘనపూర్-పెద్దమందడి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా దిండు రవీందర్ నియమితులవడం పట్ల ఆయన తోటి స్నేహితులు బండి ప్రవీణ్, తిరుపతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దిండు రవీందర్‌కు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నామినేటెడ్ పదవి దక్కడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కష్టపడి పనిచేసే తత్వం, అందరినీ కలుపుకొని వెళ్లే నాయకత్వ లక్షణాలు, రైతుల సమస్యలపై ఉన్న అవగాహనతో ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు.ఈ పదవిలో రైతుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తారని తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు. అలాగే ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించి, భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం రవీందర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. తమ స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు, అభిమానులు పాల్గొని రవీందర్‌ను అభినందించారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**• పెద్దమందడి తహసిల్దార్ మల్లికార్జున్**

**పెద్దమందడి,జూలై10(తెలంగాణ ముచ్చట్లు):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని పెద్దమందడి తహసిల్దార్ మల్లికార్జున్ సూచించారు. శుక్రవారం మండలంలోని మద్దిగట్ల, గట్ల ఖానాపూర్,పలు గ్రామాలను సందర్శించి ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ..18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని కోరారు.నిర్దేశించిన గడువులోగా ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఒక్క అర్హుడూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని తహసిల్దార్ మల్లికార్జున్ విజ్ఞప్తి చేశారు.

## బాల కార్మిక వ్యవస్థపై ఉక్కుపాదం



**• 10 రోజుల్లో 34 మంది చిన్నారుల రక్షణ**
**• 22 కేసులు నమోదు చేసిన మెదక్ పోలీసులు**

**మెదక్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-12లో మెదక్ జిల్లా పోలీసులు కీలక పురోగతి సాధించారు. గత పది రోజుల్లో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి 34 మంది బాల కార్మికులను రక్షించగా, బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై 22 కేసులు నమోదు చేశారు. పిల్లల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండాలన్న లక్ష్యంతో జిల్లా పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. హోటళ్లు, దుకాణాలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న చిన్నారులను గుర్తించి వారికి రక్షణ కల్పించారు.

బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చిన్నారులను విద్యాభ్యాసం వైపు మళ్లించడం, వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు కూడా సహకరించాలని, ఎక్కడైనా చిన్నారులతో పనులు చేయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు కోసం సమాజం అంతా కలిసి పనిచేయాలని మెదక్ పోలీసులు పిలుపునిచ్చారు.



# రైతు ఆశీర్వాద సభ విజయవంతం

**• రెండు లక్షల మందికి పైగా ప్రజలు హాజరు**
**• కిక్కిరిసిన జగన్నాథపురం రహదారులు**
**• కాంగ్రెస్ కార్యకర్తల్లో నయా జోష్ నింపిన ఆశీర్వాద సభ.**
**• పెద్ద ఎత్తున హాజరైన మహిళలు రైతులు యువత**



**ఖమ్మం బ్యూరో, జులై 10(తెలంగాణ ముచ్చట్లు ):** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాథపురం లో జరిగిన రైతు ఆశీర్వాద సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత నెల 30న జరగాల్సిన ఈ సభ వాతావరణ పరిస్థితుల వల్ల వాయిదా పడింది. రైతులకు పెట్టుబడి భరోసా కల్పించాలన్న ప్రభుత్వ ఉద్దేశానికి వరుణదేవుడు మద్దతు పలుకుతున్నట్లుగా విస్తారంగా వర్షాలు కురిసాయి. దీంతో రైతులకు ఇవ్వాల్సిన పెట్టుబడి రైతు భరోసాని ఆపకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేసింది. తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కింద ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా నున్న అన్నదాతలు హర్షాతిరేకల్లో మునిగిపోయారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం శుక్రవారం నాడు మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈ రైతు ఆశీర్వాద సభను నిర్వహించింది. ఈ సభకు రైతులు మహిళలు యువత పెద్ద ఎత్తున హాజరై ప్రజా ప్రభుత్వానికి తమ మద్దతుని సంఘీభావాన్ని ఏకకాలంలో ప్రకటించారు. వర్షాలు పడి రైతు ఆశీర్వాద సభ భగ్నమవుతుందనే ప్రతిపక్షాల ఆశలను అడిఆశలు చేస్తూ సభ అత్యంత విజయవంతంగా ముగిసింది. రైతు ఆశీర్వాద సభ నేపథ్యంలో చింతకాని మండలం జగన్నాథపురం కు వెళ్లే రహదారులన్నీ బస్సులు, ఇతర వ్యక్తిగత వాహనాలతో కిక్కిరిసిపోయాయి. దీంతో వేలమంది ప్రజలు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి కిలోమీటర్ల చొప్పున కాలినడకన సభా ప్రాంగణానికి చేరుకోవడం విశేషం. వందల సంఖ్యలో బస్సులు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి ముందుకు వెళ్లలేక ఎక్కడికక్కడ ఆగిపోయిన పరిస్థితులు నెలకొన్నాయి. హెలికాప్టర్ ద్వారా సభా ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు అక్కడి నుంచి సభా ప్రాంగణం వరకు కాలినడకన నడుచుకుంటూ వచ్చారు. మార్గ మధ్యంలో భారీ కేడ్లకు ఆనుకొని జేజేలు కొడుతున్న ప్రజలకు అభివాదం చేస్తూ ఇరువురు ముందుకు వెళ్లడం విశేషం. మొత్తంగా చూస్తే జగన్నాథపురం రైతు ఆశీర్వాద సభ ప్రజా ప్రభుత్వానికి ప్రజల జేజేలను.. రైతుల ఆశీర్వాదాన్ని పెద్ద ఎత్తున అందించింది అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.



# ఖమ్మం గడ్డపై 'సంక్షేమ' జైత్రయాత్ర.. రైతు ఆశీర్వాద సభతో అఖండ విజయం!

**• భ(గ)ట్టి విక్రమార్క' గా రుజువు.. సక్సెస్ ఫుల్ గా ముగిసిన రైతు ఆశీర్వాద సభ!**
**• మధిర గడ్డపై సీఎం రేవంత్ తొలి అడుగు.. జిల్లాలో పదికి పది సీట్లు లక్ష్యంగా కాంగ్రెస్ దూకుడు!**
**• అవినీతి రక్కసిపై కాంగ్రెస్ సమరశంఖం....బీఆర్ఎస్ పాలనపై జగన్నాథపురం వేదికగా నిప్పులు చెరిగిన సీఎం, డిప్యూటీ సీఎం !**
**• జగన్నాథపురంలో 'రైతు ఆశీర్వాద సభ'కు పోటెత్తిన జననీరాజనం**

**ఖమ్మం బ్యూరో, జులై 10(తెలంగాణ ముచ్చట్లు ):** ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం వేదికగా నిర్వహించిన 'రైతు ఆశీర్వాద సభ' చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. సుమారు రెండు లక్షల మంది రైతులు, ప్రజల కదలి తరలివచ్చి సభను విజయవంతం చేయడంతో జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ సరికొత్త ఉత్సాహాన్ని పుంజుకుంది. మధిర గడ్డపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి అడుగు పెట్టడంతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం వెల్లివిరిసింది. ఈ సభను దిగ్విజయం చేయించడం ద్వారా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తనదైన ముద్రను వేస్తూ, 'గట్టి విక్రమార్క'గా తన సత్తాను మరోసారి నిరూపించుకున్నారు.

**రికార్డు స్థాయిలో నిధుల పంపిణీ**

ప్రజా ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనంగా, కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ. 9,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించింది. ఈ సభ కేవలం ఒక రాజకీయ సమావేశం మాత్రమే కాదు, కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన ఆశీర్వాద పత్రంగా నిలిచింది. ఇది ఖమ్మం జిల్లాలోని పదికి పది స్థానాలను కైవసం చేసుకోవడానికి పునాది అని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

**గణాంకాలతో బీఆర్ఎస్ అవినీతి బాగోతం బట్టబయలు**

సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు నాటి బీఆర్ఎస్ పాలనలోని అవినీతిని గణాంకాలతో సహా ఎండగట్టిన తీరు ప్రజలను, కార్యకర్తలను విపరీతంగా ఆకట్టుకుంది. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన శ్రీశైలం, నాగార్జున సాగర్, జూరాల, శ్రీరాం సాగర్, శ్రీపాద ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరకుండా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తూ 'ఆధునిక దేవాలయాలుగా' నిలుస్తున్నాయని గుర్తుచేశారు. దీనికి భిన్నంగా, బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రూ. 27,000 కోట్లతో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టును, రూ. 1,40,000 కోట్లకు పెంచి, చివరికి అది 'కూలేశ్వరం'గా మారిందని నేతలు ఘాటుగా విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కనీసం 10 టీఎంసీల నీటిని కూడా మోయలేక కుప్పకూలడం, గత పాలకులు ప్రజాధనాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేశారో తెలియజేస్తోందని వారు గణాంకాలతో సహా ప్రజలకు వివరించారు.

**అభివృద్ధి వైపు అడుగులు**

బీఆర్ఎస్ హయాంలో అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని, సంక్షేమ పథకాలతో పాటు ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్తున్నామని నేతలు స్పష్టం చేశారు. అబద్ధపు ప్రచారాలు, ఫాంహౌస్ రాజకీయాలతో రాష్ట్రాన్ని అస్థిరపరచాలని చూస్తున్న వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను మార్చడమే లక్ష్యమని, దోపిడీదారులకు, గుంటనక్కలకు రాష్ట్రంలో చోటులేదని వారు హెచ్చరించారు.

ఈ సభ ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజలకున్న నమ్మకం మరింత బలపడింది. అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను ఈ రైతు ఆశీర్వాద సభ చాటి చెప్పింది. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ జైత్రయాత్రకు ఈ భారీ సభ ఒక గొప్ప మలుపుగా మారనుందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# శ్రీ శ్రీగా దుల్కర్ కొత్త చిత్రం




మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, నటి పూజా హెగ్డే జంటగా నటిస్తున్న కొత్త చిత్రానికి చిత్రబృందం అధికారికంగా 'శ్రీ శ్రీ' అనే పేరును ప్రకటించింది. దర్శకుడు రవి నెలకుదిటి తెరకెక్కిస్తున్న ఈ ప్రేమకథా చిత్రానికి సంబంధించిన తొలి ప్రచార చిత్రాన్ని విడుదల చేయగా, అది సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ఆకట్టుకుంటోంది. కళాశాల నేపథ్యంతో రూపొందించిన తొలి ప్రచార చిత్రంలో దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే జోడీ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. ప్రేమ మళ్లీ చిగురిస్తుంది అనే భావాన్ని తెలియజేసే ఉపశీర్షికను కూడా చిత్రబృందం జత చేసింది. ఈ చిత్రాన్ని అందమైన ప్రేమకథగా రూపొందిస్తున్నట్లు సమాచారం. తొలి ప్రచార చిత్రం విడుదలైన వెంటనే అభిమానుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.
ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తుండగా, ప్రముఖ నటుడు దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో కనిపించనున్నారు. సంగీతాన్ని జీవీ ప్రకాశ్ కుమార్ అందిస్తున్నారు. దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే కలయికలో వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే సినీ అభిమానుల్లో మంచి ఆసక్తి నెలకొంది. చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం తెలిపింది.

# తెలంగాణ కథల వైపు మొగ్గు చూపుతున్న టాలీవుడ్!



తెలుగు సినీ పరిశ్రమలో తెలంగాణ నేటివిటీకి ప్రాధాన్యం పెరుగుతోంది. ఒకప్పుడు నగర, గ్రామీణ నేపథ్య కథలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన దర్శకులు ఇప్పుడు తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాలు, జీవనశైలిని ప్రతిబింబించే కథలపై దృష్టి సారిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల విడుదలైన పలు చిత్రాలు విజయవంతం కావడంతో ఈ తరహా కథలపై మరింత ఆసక్తి నెలకొంది.
తెలంగాణ నేపథ్యంలో రూపొందిన పలు చిత్రాలు ప్రేక్షకుల ఆదరణ పొందడంతో పాటు వాణిజ్యపరంగానూ మంచి ఫలితాలు సాధించాయి. తెలంగాణ సంస్కృతిని సహజంగా ఆవిష్కరించిన ఈ చిత్రాలకు ప్రేక్షకులు విశేష స్పందన ఇవ్వడంతో నిర్మాతలు, దర్శకులు కూడా ఇదే తరహా కథలను ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. థియేటర్లతో పాటు డిజిటల్ వేదికల్లో కూడా తెలంగాణ నేపథ్యంలో రూపొందిన చిత్రాలకు మంచి ఆదరణ లభిస్తోందని సినీ విశ్లేషకులు పేర్కొంటున్నారు.
ప్రస్తుతం చిన్న చిత్రాల నుంచి అగ్ర హీరోల సినిమాల వరకు తెలంగాణ నేపథ్యంలో సాగే కథలపై చర్చలు జరుగుతున్నాయని సమాచారం. స్థానిక భాష, సంప్రదాయాలు, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించే కథలు ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకుంటున్నాయని, అందుకే దర్శకులు సహజత్వానికి పెద్దపీట వేస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ప్రాంతీయ యాసను ఉపయోగించడానికి వెనుకంజ వేసిన చిత్రబృందాలు ఇప్పుడు అదే ప్రత్యేకతను సినిమాకు ప్రధాన బలంగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి.
ఇదే సమయంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కలయికలో తెరకెక్కనున్న తదుపరి చిత్రం కూడా తెలంగాణ నేపథ్యంలో ఉండొచ్చనే ప్రచారం సినీ వర్గాల్లో సాగుతోంది. ఇటీవల ఉత్తరాంధ్ర నేపథ్యంతో రూపొందిన చిత్రం విజయవంతం కావడంతో, ఇప్పుడు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే కథతో రామ్ చరణ్ ప్రేక్షకుల ముందుకు వస్తారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. అయితే ఈ ప్రచారంపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.
తెలంగాణ నేటివిటీకి పెరుగుతున్న ఆదరణతో రాబోయే రోజుల్లో ఈ తరహా కథల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్కృతిని, భాషను, భావోద్వేగాలను సహజంగా ఆవిష్కరించే కథలకు ప్రేక్షకుల నుంచి లభిస్తున్న ఆదరణ టాలీవుడ్‌లో కొత్త ధోరణికి నాంది పలుకుతోందని వారు పేర్కొంటున్నారు.

# హారర్ అభిమానులకు కొత్త థ్రిల్లర్




హారర్, సస్పెన్స్, సైన్స్ ఫిక్షన్ చిత్రాల అభిమానులను అలరించేందుకు దక్షిణ కొరియా నుంచి మరో ఆసక్తికర చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. గతంలో సంచలన విజయాలు సాధించిన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు నా హాంగ్‌జిన్ రూపొందించిన 'హోప్' చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రచార చిత్రాన్ని చిత్రబృందం విడుదల చేసింది. ఉత్కంఠభరిత దృశ్యాలు, భారీ నిర్మాణ విలువలతో రూపొందిన ఈ ప్రచార చిత్రం సామాజిక మాధ్యమాల్లో విశేష ఆదరణ పొందుతోంది.
దక్షిణ కొరియాలోని మారుమూల గ్రామమైన 'హోప్ హార్బర్' నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. గ్రామంలో అకస్మాత్తుగా ప్రత్యక్షమై విధ్వంసం సృష్టించే ఓ రహస్య జీవిని పట్టుకునేందుకు పోలీసు అధికారులు రంగంలోకి దిగుతారు. అదే సమయంలో అడవిలో వేటగాళ్ల బృందం కూడా ఆ జీవిని వెతికేందుకు బయలుదేరుతుంది. అయితే ఆ జీవిని వేటాడేందుకు వెళ్లిన వారే దాని బారిన పడటంతో పరిస్థితులు మరింత భయానకంగా మారతాయి. చిన్న అపోహతో మొదలైన సంఘటనలు క్రమంగా మానవుల మధ్య ఘర్షణలకు దారి తీసి, చివరకు ఊహించని విపత్తుగా ఎలా మారాయనే అంశాన్ని దర్శకుడు ఉత్కంఠభరితంగా తెరకెక్కించినట్లు ప్రచార చిత్రం ద్వారా తెలుస్తోంది. భయానక వాతావరణం, ఉత్కంఠ రేపే యాక్షన్ సన్నివేశాలు, అత్యాధునిక దృశ్య ప్రభావాలు ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.
హ్వాంగ్ జంగ్‌మిన్, హోయోన్, జో ఇన్‌సంగ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 9న థియేటర్లలో విడుదల కానుంది. హారర్, సైన్స్ ఫిక్షన్, యాక్షన్ అంశాల సమ్మేళనంగా రూపొందిన ఈ చిత్రంపై సినీ అభిమానుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.




# కల్తీ ఆహారంపై కాజల్ ఆందోళన

నటి కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ది ఇండియా స్టోరీ' చిత్రం జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆహార కల్తీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా చిత్రీకరణ సమయంలో తాను తెలుసుకున్న విషయాలు తీవ్ర ఆందోళనకు గురిచేశాయని కాజల్ వెల్లడించారు. ఈ చిత్రం కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు.
సినిమా కోసం చేసిన అధ్యయనంలో ఆహార కల్తీ వల్ల కలిగే ప్రమాదాల గురించి తెలుసుకున్నానని కాజల్ చెప్పారు. ముఖ్యంగా ఒక ఘటన గురించి తెలుసుకున్న తర్వాత తాను పుచ్చకాయ తినడం కూడా మానేశానని వెల్లడించారు. మనం నిత్యం వినియోగించే పండ్లు, కూరగాయల్లో రసాయనాల వినియోగం ఎంత ప్రమాదకరంగా మారుతోందో తెలుసుకోవడం ప్రతి ఒక్కరికీ అవసరమని ఆమె అన్నారు.
కల్తీని గుర్తించే విధానాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని కాజల్ సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఆహార భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి సహజమైన, నాణ్యమైన ఆహారాన్నే తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.



# పెళ్లిపై మనసు మార్చుకున్న ఐశ్వర్య లక్ష్మి

కేరళకు చెందిన కథానాయిక ఐశ్వర్య లక్ష్మి తెలుగు, తమిళ చిత్రాల్లో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ సరసన 'సంబరాల ఏటిగట్టు' చిత్రంలో నటిస్తున్న ఆమె, ఇటీవల విడుదలైన 'మట్టి కుస్తీ-2' విజయంతో మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా పెళ్లి, కుటుంబ జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. ఇప్పటివరకు తాను పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదని పలుమార్లు చెప్పిన ఐశ్వర్య లక్ష్మి, ఇప్పుడు తన అభిప్రాయంలో కొంత మార్పు వచ్చిందని వెల్లడించింది. ప్రస్తుత కాలంలో వివాహ వ్యవస్థలో ఎన్నో సమస్యలు ఉన్నాయని ఇప్పటికీ నమ్ముతున్నానని, అయితే 'మట్టి కుస్తీ-2' చిత్రీకరణ సమయంలో చిన్నారి పాత్రతో ఏర్పడిన అనుబంధం తన ఆలోచనలను మార్చిందని తెలిపింది. సినిమాలో తల్లి పాత్ర పోషిస్తూ చిన్నారితో గడిపిన సమయం తనలో కొత్త భావాలను కలిగించిందని, తనకూ ఒక బిడ్డ ఉంటే బాగుంటుందనే కోరిక కలిగిందని ఐశ్వర్య చెప్పింది. అయితే తల్లిదండ్రుల బాధ్యతలను సమానంగా పంచుకునే వ్యక్తే తన జీవిత భాగస్వామి కావాలని కోరుకుంటున్నానని స్పష్టం చేసింది. తనకు పుట్టే బిడ్డ సంరక్షణలో పూర్తి బాధ్యత తీసుకునే, కుటుంబాన్ని వదిలిపెట్టని వ్యక్తినే జీవితంలోకి ఆహ్వానించాలని భావిస్తున్నానని పేర్కొంది. ప్రస్తుతం మరో వ్యక్తిని తన జీవితంలోకి ఆహ్వానించే విషయంలో కొన్ని సందేహాలు ఉన్నప్పటికీ, ఆ దిశగా తనలో మార్పులు మొదలయ్యాయని వెల్లడించింది. ఐశ్వర్య లక్ష్మి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. పెళ్లి చేసుకోనని చెప్పిన ఆమె ఇప్పుడు కుటుంబ జీవితం, మాతృత్వంపై సానుకూలంగా స్పందించడం అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. అభిమానులు ఆమె నిర్ణయాన్ని గౌరవిస్తూ, వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నారు.

తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## సార్ గడువు పెంచాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం

**ఖమ్మం బ్యూరో, జులై 10 (తెలంగాణ ముచ్చట్లు )**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో జరుగుతున్న జాప్యం, తలెత్తుతున్న ఇబ్బందులను కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ ) దృష్టికి బీఆర్ఎస్ ప్రతినిధి తీసుకెళ్లింది. ఈ మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్ తదితరుల బృందం శుక్రవారం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసింది. ఈ సందర్భంగా.. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా, పారదర్శకంగా, నిష్పాక్షికంగా పూర్తయ్యేలా తమ పార్టీ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఎన్నికల సంఘానికి హామీ ఇచ్చినట్లు బీఆర్ఎస్ బృందం వివరించింది.

రాష్ట్రవ్యాప్తంగా డూప్లికేట్ ఓటర్ల అంశంపై తమ పార్టీ అధ్యయనం నిర్వహించిందని, కొన్ని జిల్లాల్లో వేల సంఖ్యలో డూప్లికేట్ ఓటర్లు గుర్తించగా, ఒక జిల్లాలో అత్యల్పంగా 464 డూప్లికేట్ ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ వివరాలన్నింటినీ ఎన్నికల సంఘానికి నివేదిక రూపంలో సమర్పించినట్లు నాయకులు వెల్లడించారు.

డూప్లికేట్ ఓటర్ల సమస్య ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, భవిష్యత్తులో ఏ పార్టీ అయినా దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున ఓటరు జాబితాలను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ప్రతినిధి బృందం పేర్కొంది. ప్రతి భారత పౌరుడికి ఒకే చోట ఓటు ఉండేలా చర్యలు తీసుకోవడం, డూప్లికేట్ నమోదులను తొలగించడం ద్వారా ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని బిఆర్ఎస్ నాయకులు అభిప్రాయపడ్డారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు బీఆర్ఎస్ అన్ని విధాలుగా ఎన్నికల సంఘానికి సహకరిస్తుందని వారు స్పష్టం చేశారు.




## ఓఆర్ఆర్ భద్రతకు ఏఐ సాంకేతికత: సజ్జనార్

- **ప్రమాదాల నివారణకు సమన్వయ చర్యలు**
- **80 ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**

**హైదరాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):**

హైదరాబాద్ మహానగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి అత్యాధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పోలీసు కమిషనర్ సజ్జనార్ తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ, నిబంధనల అమలు, ప్రమాదాల నివారణపై అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో కీలక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్ఎండీఏ, ఎన్‌హెచ్ఏఐ, జీహెచ్ఎంసీ, హెచ్‌జీసీఎల్, ఐఆర్బీ ఇన్‌ఫ్రా ప్రతినిధులతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత మే నెలలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని అధికారులు వివరించారు.

ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 80 కీలక ప్రాంతాలను గుర్తించినట్లు సమావేశంలో వెల్లడించారు. వీటిలో ఇప్పటికే పలు చోట్ల ట్రాఫిక్ పర్యవేక్షణను, నిబంధనల అమలును మరింత కట్టుదిట్టం చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా దశలవారీగా భద్రతా చర్యలను విస్తరించాలని నిర్ణయించారు. ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవస్థను అమలు చేసే అవకాశాలపై సమావేశంలో చర్చించారు. ఈ వ్యవస్థ ద్వారా అతివేగం, లేన్ ఉల్లంఘనలు, నిబంధనలకు విరుద్ధంగా వాహనాల నడపడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలను తక్షణమే గుర్తించి చర్యలు తీసుకునే వీలుంటుందని అధికారులు వివరించారు.

ఏఐ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ అమల్లోకి వస్తే ట్రాఫిక్ నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారిపై సమర్థవంతంగా చర్యలు తీసుకోవచ్చని, దీంతో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని సజ్జనార్ పేర్కొన్నారు. సాంకేతికతను సమర్థంగా వినియోగించి ప్రజలకు మరింత సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుపై భద్రతను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సజ్జనార్ ఆదేశించారు. రహదారి భద్రతపై నిరంతర సమీక్ష కొనసాగుతుందని, ప్రమాదాల నివారణకు అవసరమైన ప్రతి చర్యను వేగంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# రెండేళ్లలో ప్రతి రైతుకూ మ్యాప్‌తో కూడిన 'భూదార్'!

- **'భూభారతి'తో సరికొత్త భూ విప్లవం.. చింతకాని సభలో మంత్రి పొంగులేటి కీలక ప్రకటన**
- **ముల్లుమాడ్ రైతులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి చేతుల మీదుగా రికార్డుల పంపిణీ**
- **రెండేళ్లలోనే 71 వేల ఉద్యోగాల భర్తీ.. త్వరలోనే మరో 20 వేల నోటిఫికేషన్లు**
- **మహిళా సంఘాలకు సున్నా వడ్డీకే రూ.63 వేల కోట్లు.. ప్రతిపక్షాల అబద్ధాల ప్రచారాలపై మంత్రి పొంగులేటి ఫైర్**

**ఖమ్మం బ్యూరో, జులై 10(తెలంగాణ ముచ్చట్లు )**

"భూభారతి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి భూమినీ సర్వే చేసి, సాగులో ఉన్న ప్రతి రైతుకు మ్యాప్‌తో కూడిన 'భూదార్' కార్డును అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. చింతకాని మండలం జగన్నాథపురం వద్ద రాష్ట్ర రైతాంగానికి రూ.9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహించిన చారిత్రాత్మక 'రైతు ఆశీర్వాద సభ'లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ వేదికపై మంత్రి పొంగులేటి భూ సంస్కరణలతో పాటు ప్రభుత్వ ప్రగతిని వివరించారు.



### అవినీతి పిల్లర్లపై కాళేశ్వరం...!

ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాలేదని, చేతల్లో చూపిస్తోందని మంత్రి అన్నారు. గత పాలకులు తాము చేసిన తప్పులను, అబద్ధాలను ఈ ప్రభుత్వంపై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. "ఎన్నికల ముందే చెప్పాం... కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి పిల్లర్‌లోనూ అవినీతి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని. ఇవాళ అదే నిజమైంది" అని విమర్శించారు. నీటిపారుదల శాఖపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని, అబద్ధాల ప్రచారం మానుకోకపోతే ప్రజలు రాబోయే రోజుల్లోనూ తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

**ముల్లుమాడ్‌లో పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్!**

ఇప్పటికే ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూభారతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మధిర నియోజకవర్గంలోని ముల్లుమాడ్ రెవెన్యూ గ్రామంలో సర్వే పూర్తి చేసి, సుమారు 476 మంది రైతులకు మ్యాప్‌లతో కూడిన భూదార్ కార్డులను సిద్ధం చేశామన్నారు. ఈ సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా రైతులకు ఈ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఇదే పద్ధతిలో కార్డులు ఇస్తామని మంత్రి ప్రకటించారు.

**నిరుద్యోగులకు వరం... మహిళలకు అండ!**

ఈ రెండున్నర ఏళ్లలోనే సుమారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లను సున్నా వడ్డీకే అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కొనియాడారు. నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు మొదటి రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 71 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, రాబోయే కొద్ది రోజుల్లోనే మరో 17 వేల నుంచి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని సగర్వంగా ప్రకటించారు.

**పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లే లక్ష్యం!**

అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందించడమే రేవంత్ అన్న నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి రెండవ విడత పూర్తి చేసిందని, రాబోయే రోజుల్లో మిగిలిన విడతలను కూడా శరవేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రధాన కార్యదర్శి

- **లోక్‌భవన్‌లో శివప్రతాప్ శుక్లాతో భేటీ**
- **బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాదపూర్వక సమావేశం**

**హైదరాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈ సమావేశం జరిగింది.



ఈ సందర్భంగా సంజయ్ జాజుకు గవర్నర్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పరిపాలనను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయంగా పనిచేయాలని ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రధాన కార్యదర్శి కీలక పాత్ర పోషించాలని సూచించినట్లు సమాచారం. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలవడం పరిపాలనా సంప్రదాయంలో భాగమని అధికారులు తెలిపారు. రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై కూడా ఇరువురి మధ్య సంక్షిప్తంగా చర్చ జరిగినట్లు తెలిసింది.

భారత పరిపాలనా సేవలో విశేష అనుభవం కలిగిన సంజయ్ జాజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆయన నియామకంతో తెలంగాణ ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. లోక్‌భవన్‌లో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ అనంతరం గవర్నర్‌కు సంజయ్ జాజు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# కాళేశ్వరం నీటిపై రాజీ లేదు

- రైతుల కోసం పోరాటం కొనసాగిస్తాం
- నీటిని ఎత్తిపోసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



**సికింద్రాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాజకీయాలు పక్కనపెట్టి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మేడిగడ్డలో నీటిని నిల్వ చేయాలని తాము కోరడం లేదని, ప్రస్తుతం నదిలో వృథాగా వెళ్తున్న నీటిని ఎత్తిపోయాలని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడిగా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తాను ఎలాంటి రాజీ పడబోనని ఈటల స్పష్టం చేశారు. ప్రజలకు నష్టం జరుగుతుంటే మౌనంగా ఉండే ప్రసక్తే లేదని, రైతుల సంక్షేమమే తనకు ముఖ్యమని పేర్కొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ విమర్శల కంటే ఇంజినీర్ల సలహాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూచించారు. మేడిగడ్డలో నీటిని నిల్వ చేయకుండా కూడా దిగువకు వెళ్తున్న నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలో తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వ్యవహరించాలని ఈటల కోరారు. హైదరాబాద్‌కు ఇప్పటికే తాగునీటి కొరత ఉందని, భవిష్యత్తులో పరిస్థితి మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు నీరు అందకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని పూర్తిగా వెలికితీయాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని అక్రమంగా ఖర్చైన ప్రజాధనాన్ని తిరిగి రాబట్టాలని డిమాండ్ చేశారు. అయితే అవినీతి విచారణ పేరుతో రైతులకు, ప్రజలకు అవసరమైన నీటి సరఫరా నిలిపివేయడం సరికాదన్నారు. ప్రజల ప్రయోజనాల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకూ తాను లొంగబోనని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలే తనకు మొదటి ప్రాధాన్యమని, రైతుల కోసం అవసరమైతే ఎంత దూరమైనా పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.

# వైద్య పరికరాల కొనుగోళ్లకు కొత్త విధానం

- పారదర్శక డిజిటల్ వ్యవస్థకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య పరికరాలే లక్ష్యం



**హైదరాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య పరికరాలను వేగంగా, పారదర్శకంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా వైద్య పరికరాల కొనుగోలు విధానంలో సమూల మార్పులు తీసుకురావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం, సాంకేతికతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ కొత్త విధానానికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కోటిలో ఉన్న తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి వైద్య పరికరాల కొనుగోలు, టెండర్ ప్రక్రియ, పరికరాల పనితీరు, నిర్వహణ, మరమ్మతులపై విస్తృతంగా సమీక్షించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేసే ప్రతి పరికరం అత్యుత్తమ నాణ్యతతో ఉండటంతో పాటు నిర్ణీత గడువులోగా అందుబాటులోకి రావాలని స్పష్టం చేశారు.

కొనుగోలు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఇండెంట్ నమోదు నుంచి టెండర్, కొనుగోలు, సరఫరా, ఆస్పత్రిలో ఏర్పాటు వరకు ప్రతి దశను ఆన్‌లైన్‌లో పర్యవేక్షించే ఎండ్‌టు ఎండ్ డిజిటల్ వ్యవస్థను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. దీనివల్ల కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పెరగడంతో పాటు జాప్యాలు, లోపాలను నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉన్న వైద్య పరికరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు కేంద్రీకృత డ్యాష్‌బోర్డ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి ఈ డ్యాష్‌బోర్డ్‌ను ఉన్నతాధికారులు సమీక్షించి, పనిచేయని పరికరాలను వెంటనే మరమ్మతు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించడంలో పరికరాల పనితీరు కీలకమని పేర్కొన్నారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న వార్షిక నిర్వహణ ఒప్పందాలను సమీక్షించి, సేవా ప్రమాణాలను పాటించని సంస్థలపై కఠిన చర్యలు తీసుకునేలా నిబంధనలు సవరించాలని మంత్రి ఆదేశించారు. నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించే సంస్థలపై జరిమానాలు విధించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వైద్య పరికరాల నిర్వహణలో రాజీకి తావులేదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య పరికరాల పనితీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ఎనిమిది మంది బయోమెడికల్ ఇంజినీర్లను నియమించాలని మంత్రి ఆదేశించారు. హైదరాబాద్ ప్రాంతానికి నలుగురు, తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ జోన్లకు ఒక్కొక్కరిని నియమించి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ ఉప్పల్, వైద్య విద్య డైరెక్టర్ నరేంద్ర కుమార్, ప్రజారోగ్య డైరెక్టర్ రవీంద్ర నాయక్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# ఎస్‌బీఐ ఫండ్స్ ఐపీఓకు రంగం సిద్ధం

**హైదరాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):** భారతీయ బ్యాంకింగ్ రంగంలో ప్రముఖ సంస్థ స్టేట్ బ్యాంక్ అనుబంధ సంస్థ అయిన ఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ తన తొలి ప్రజా వాటాల విక్రయానికి సిద్ధమైంది. ఈ ఐపీఓ కోసం ఒక్కో షేరు ధరను రూ.545 నుంచి రూ.574 మధ్య నిర్ణయించారు. ఒక లాట్‌లో 26 షేర్లు ఉండగా, పెట్టుబడిదారులు కనీసం ఒక లాట్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ఈ ఐపీఓకు దరఖాస్తుల స్వీకరణ జులై 14న ప్రారంభమై 16తో ముగియనుంది. వాటాల కేటాయింపు అనంతరం జులై 21న కంపెనీ షేర్లు స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ కానున్నాయి. ఈ ఇష్యూ పూర్తిగా ఇప్పటికే ఉన్న వాటాల విక్రయం రూపంలోనే నిర్వహించబడుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా స్టేట్ బ్యాంక్ సుమారు 12.83 కోట్ల షేర్లను, అముండి ఇండియా సంస్థ 7.56 కోట్ల షేర్లను విక్రయించనున్నాయి. దేశంలో విశ్వసనీయ ఆర్థిక సంస్థగా గుర్తింపు పొందిన స్టేట్ బ్యాంక్ గ్రూప్‌కు చెందిన సంస్థ కావడంతో ఈ ఐపీఓపై పెట్టుబడిదారుల్లో ఆసక్తి నెలకొంది. మార్కెట్ నుంచి భారీ నిధులు సమీకరించడమే ఈ ప్రజా వాటాల విక్రయ ప్రధాన లక్ష్యంగా కంపెనీ భావిస్తోంది.

# కొత్త కెమెరాతో సోనీ ఆకట్టుకునే ప్రయత్నం

**హైదరాబాద్, జులై 10 (తెలంగాణ ముచ్చట్లు):** ఫోటోగ్రఫీ ప్రియులను దృష్టిలో పెట్టుకుని ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ సంస్థ సోనీ సరికొత్త బ్రిడ్జ్ కెమెరాను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. గతంలో మంచి ఆదరణ పొందిన మోడల్‌కు వారసుడిగా విడుదలైన ఈ కెమెరాలో రూపకల్పనతో పాటు పలు సాంకేతిక మార్పులు చేశారు. లెన్స్ మార్చాల్సిన అవసరం లేకుండా విస్తృత జూమ్ సామర్థ్యాన్ని అందించేలా దీనిని రూపొందించారు. కొత్త కెమెరాలో మెరుగైన ఎలక్ట్రానిక్ వ్యూఫైండర్, ఆధునిక ప్రాసెసర్, కృత్రిమ మేధ ఆధారిత ఆటోఫోకస్ వ్యవస్థను అమర్చారు. మనుషులు, జంతువులు, పక్షులు, వాహనాలు వంటి పలు అంశాలను వేగంగా గుర్తించి ఫోకస్ చేసే సామర్థ్యం ఇందులో ఉంది. అలాగే సులభంగా ఉపయోగించుకునే కొత్త మెనూ వ్యవస్థ, మెరుగైన నియంత్రణ బటన్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు.

పగటి సమయంలో తీసే చిత్రాలు అత్యంత స్పష్టంగా, సహజ రంగులతో కనిపిస్తున్నాయని ఫోటోగ్రఫీ నిపుణులు పేర్కొంటున్నారు. విస్తృత జూమ్ లెన్స్ కారణంగా ప్రకృతి దృశ్యాలు, వన్యప్రాణులు, క్రీడా ఈవెంట్లు వంటి వాటిని చిత్రీకరించేందుకు ఇది అనువుగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. వేగవంతమైన ప్రాసెసర్ కారణంగా చిత్రాల ప్రాసెసింగ్ కూడా త్వరగా పూర్తవుతోంది. అయితే తక్కువ వెలుతురులో చిత్రాల నాణ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడం ఈ కెమెరాకు ప్రతికూలంగా మారింది. వెలుతురు తగ్గినప్పుడు చిత్రాల్లో స్పష్టత తగ్గడంతో పాటు శబ్దం ఎక్కువగా కనిపిస్తోందని సమీక్షలు చెబుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆటోఫోకస్ వ్యవస్థ కూడా లక్ష్యాన్ని గుర్తించడంలో ఆలస్యం చేస్తోందని నిపుణులు సూచిస్తున్నారు.

అయినప్పటికీ ఒకే కెమెరాతో విస్తృత జూమ్, ఆధునిక సాంకేతికత, సులభ వినియోగాన్ని కోరుకునే వారికి ఈ కొత్త మోడల్ మంచి ఎంపికగా నిలుస్తుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. పగటి ఫోటోగ్రఫీకి అధిక ప్రాధాన్యం ఇచ్చే వినియోగదారులను ఈ కెమెరా మరింత ఆకట్టుకునే అవకాశముందని అంచనా వేస్తున్నారు.




# పేదల ఇళ్లను కూల్చం: హైడ్రా

- ఎంఎస్, బీఎస్ మక్తా వాసులకు కమిషనర్ భరోసా
- దుష్ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి



**హైదరాబాద్, జూలై 10 (తెలంగాణ ముచ్చట్లు):** హుస్సేన్‌సాగర్ సమీపంలోని ఎంఎస్ మక్తా, బీఎస్ మక్తా ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాల ఇళ్లను హైడ్రా కూల్చివేయదని హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ స్పష్టం చేశారు. పేదల ఇళ్లను తొలగించడం ప్రభుత్వ విధానం కాదని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. హుస్సేన్‌సాగర్ పూర్తి ట్యాంక్ స్థాయి (ఎఫ్‌టీఎల్) పరిధిలోని ఇళ్లకు హైడ్రా నోటీసులు జారీ చేసిందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు.

శుక్రవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ స్థానిక ప్రజలతో నేరుగా సమావేశమై వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. హైడ్రా ఏర్పాటుకు ముందే నిర్మించబడిన పేదల నివాసాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి కఠిన చర్యలు తీసుకోదని స్పష్టం చేశారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తూ అమాయక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, అలాంటి ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఇళ్లకు నోటీసులు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా, ప్రజలను రెచ్చగొట్టి నిరసనలకు ప్రేరేపించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకే తాను స్వయంగా వచ్చానని, ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కోరారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కమిషనర్, గతంలో అంబర్‌పేట బతుకమ్మకుంట చెరువు పునరుద్ధరణ సమయంలో కూడా ఇప్పటికే నివసిస్తున్న పేదల ఇళ్లను మినహాయించి అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రామంతాపూర్ పెద్ద చెరువు పరిధిలో నివసిస్తున్న పేదలను ఖాళీ చేయించి వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరుకు సిఫారసు చేసినట్లు వివరించారు. కమిషనర్ వివరణతో స్థానికులు ఊరట వ్యక్తం చేశారు. నేరుగా తమ వద్దకు వచ్చి ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా తెలియజేయడం సంతోషకరమని చెప్పారు. తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలను నమ్మకుండా అధికారుల నుంచి వచ్చే అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని కమిషనర్ మరోసారి విజ్ఞప్తి చేశారు.




# లాభాలతో ముగిసిన దేశీయ మార్కెట్లు

**ముంబై, జులై 10 (తెలంగాణ ముచ్చట్లు):** దేశీయ షేర్ మార్కెట్లు వారాంతంలో బలమైన లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, సమాచార సాంకేతిక రంగ సంస్థల షేర్లలో నమోదైన కొనుగోళ్ల జోరుతో ప్రధాన సూచీలు గణనీయంగా పుంజుకున్నాయి.

రోజంతా కొనుగోళ్లకు ప్రాధాన్యం లభించడంతో ప్రధాన సూచీలు లాభాల బాటలో కొనసాగాయి. చివరకు నిఫ్టీ 248.50 పాయింట్లు లేదా 1.04 శాతం పెరిగి 24,211.30 వద్ద ముగియగా, సెన్సెక్స్ 820.19 పాయింట్లు లేదా 1.08 శాతం ఎగబాకి 77,569.39 వద్ద స్థిరపడింది. ముఖ్యంగా సమాచార సాంకేతిక, ఆర్థిక సేవలు, బ్యాంకింగ్ రంగాలకు చెందిన షేర్లలో పెట్టుబడిదారులు ఆసక్తి చూపడంతో మార్కెట్‌కు బలమైన మద్దతు లభించింది. అంతర్జాతీయ పరిణామాలు అనుకూలంగా ఉండటంతో పాటు విదేశీ పెట్టుబడుల ప్రవాహం కూడా మార్కెట్ సానుకూల ధోరణికి దోహదపడిందని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు.

వారాంతంలో నమోదైన ఈ ర్యాలీతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం మరింత పెరిగిందని, రానున్న రోజుల్లో కంపెనీల త్రైమాసిక ఫలితాలు మార్కెట్ దిశను నిర్ణయించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కొత్త రూపంలో హారియర్, సఫారీ ప్రత్యేక సంచికలు

**హైదరాబాద్, జులై 10 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ తన హారియర్, సఫారీ క్రీడోపయోగ వాహనాలకు ప్రత్యేక సంచికలను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. ఆకర్షణీయమైన నలుపు రంగు రూపకల్పన, ఆధునిక సౌకర్యాలతో రూపొందించిన ఈ కొత్త వాహనాలు వినియోగదారులను ఆకట్టుకునేలా తీసుకొచ్చింది. ఇప్పటికే ఉన్న అత్యున్నత వేరియంట్ల ఆధారంగా వీటిని అభివృద్ధి చేశారు.

బయటి భాగంలో పూర్తిగా నలుపు రంగు ఆకృతితో పాటు ప్రత్యేక చక్రాలు, గుర్తింపును తెలిపే ప్రత్యేక గుర్తును అమర్చారు. లోపలి భాగంలో కూడా నలుపు రంగు అలంకరణ, నాణ్యమైన సీట్లు, ఆధునిక వినోద వ్యవస్థ, పెద్ద పరిమాణంలోని స్పర్శతెర, వైర్‌లెస్ మొబైల్ అనుసంధానం, అత్యుత్తమ ధ్వని వ్యవస్థ, ద్వంద్వ ఉష్ణోగ్రత నియంత్రణ, విశాలమైన గాజు పైకప్పు, చుట్టూ చూపించే కెమెరా, అధునాతన డ్రైవింగ్ భద్రతా సదుపాయాలను అందించారు.

ఇంజిన్ పరంగా ఎలాంటి మార్పులు చేయలేదు. పెట్రోల్, డీజిల్ ఇంజిన్లతో పాటు మాన్యువల్, ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఎంపికలను కొనసాగించారు. పనితీరు, శక్తి సామర్థ్యం గత మోడళ్ల మాదిరిగానే ఉండనుంది.

కొత్త హారియర్ ప్రత్యేక సంచిక ధర రూ.23.43 లక్షల నుంచి ప్రారంభమవుతుండగా, సఫారీ ప్రత్యేక సంచిక ధర రూ.24.09 లక్షల నుంచి అందుబాటులోకి వచ్చింది. ఆకర్షణీయమైన రూపకల్పనతో పాటు ఆధునిక సౌకర్యాలను కోరుకునే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రత్యేక సంచికలను విడుదల చేసినట్లు సంస్థ తెలిపింది.




Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in